క్లుప్తంగా

సీఎంను కలిసిన మాజీ మంత్రి మోత్కుపల్లి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి

యాదగిరిగుట్ట: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బీర్ల ఐలయ్యకు సన్మానం



బీర్ల ఐలయ్యను సన్మానిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం), ఆలేరురూరల్, రాజాపేట: ప్రభుత్వ విప్‌గా నియామకమైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల నాయకులు శనివారం కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వారిలో నాయకులు దొంతరబోయిన భాస్కర్, ఎలిమినేటి మురళి, గుండెగాని కిరణ్, గడ్డం హరీష్, పైల్ల మహేష్, దిగోజు భరత్, మదన్, పవన్ ఉన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద సంబరాలు నిర్వహించారు. పలువురు నాయకులు బీర్ల ఐలయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎగ్గిడి శ్రీశైలం, పేరపు సిద్దులు, సిద్దిరాజు, శ్రీరాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు. రాజాపేట మండల కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మేడిశెట్టి సురేందర్, జంగారెడ్డి, లింగం ఉన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యేకు పూలమొక్క అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

భువనగిరిటౌన్, భూదాన్‌పోచంపల్లి: భువనగిరి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియానికి 10 ఎకరాల భూమి కేటాయించిన నేపథ్యంలో శనివారం నవ భారత్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వారిలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, కొత్త రాజశేఖర్ రెడ్డి, అగ్గి అవినాష్, వినయ్, హరీష్, నరహరి, విశాల్ తదితరులున్నారు. అదేవిధంగా భూదాన్‌పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. వారిలో రాజారాం, వెంకటేశ్, రాజు, బుచ్చయ్య ఉన్నారు.

21న ఎమ్మార్పీఎస్ మహాధర్నా

భువనగిరిటౌన్: ఢిల్లీలో ఈ నెల 21న నిర్వహించే ఎమ్మార్పీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకుడు చిలుకమారి గణేష్‌మాదిగ కోరారు. శనివారం భువనగిరిలోని వినాయచౌరాస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యాక్రమంలో నియోజవర్గ నాయకులు చింతల శంకర్, గడ్డం అంజయ్య, కొండమడుగు రాములు, జంగమ్మ, ముడుగు సీతారాములు, బిలువేరు అశోక, రాలయ్య, బోడ కిషన్, సిరిపంగ రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దూసరి వీరయ్య సేవలు చిరస్మరణీయం



దూసరి వీరయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి

బొమ్మలరామారం: రిటైర్డ్ హెడ్మాస్టర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దూసరి వీరయ్య గౌడ్ సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన దూసరి వీరయ్య గౌడ్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ పెండెం నాగార్జన, దూసరి రంజిత్ గౌడ్, రజిత, శ్రీనివాస్, కొలను చంద్రశేఖర్ రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, ఎంపీటీసీ మడిగె నర్సింహులు, నాగరాజు, గుమ్మడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు మోక్షమెప్పుడో..

- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- గుంతలమయంగా మెయిన్‌రోడ్డు నుంచి ఆత్మకూరు(ఎం) లోపలికి వెళ్లే దారి
- దుమ్ములేస్తుండడంతో వాహనదారుల ఇబ్బందులు



రోడ్డు విస్తరణ పనులు చేపట్టని ఆత్మకూరు(ఎం) రోడ్డు

ఆత్మకూరు(ఎం): మెయిన్ రోడ్డు నుంచి ఆత్మకూరు(ఎం)లోపలికి సుమారు రెండు కిలో మీటర్లు ఉంటుంది. రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నది స్థానికుల డిమాండ్. ఇందుకుగాను అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత హామీ ఇచ్చారు. రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.80కోట్ల నిధులు కూడా మంజూరు చేసింది. అయితే ఎన్నికల కోడ్ రావడంతో పనులు మొదలు పెట్టలేదు. ఎన్నికలు ముగిసినప్పటికీ రోడ్డు వెడల్పు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు పనులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

అధ్వానంగా రహదారి

ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని రాయిగిరి–మోత్కూరు మెయిన్‌రోడ్డు నుంచి ఆత్మకూరు(ఎం) లోపలికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు రెండు కిలో మీటర్లు ఉన్న ఈ రోడ్డులో వేసిన సీసీ, బీటీ లేచిపోయి అస్తవ్యస్తంగా తయారైంది. చిన్నచిన్న గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో దుమ్ములేస్తుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.



రోడ్డుపై వస్తున్న దుమ్ము

నిత్యం గ్రామాల నుంచి రాకపోకలు

మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు 35వేల జనాభా ఉంటుంది. ప్రతి సోమవారం మండల కేంద్రంలో సంత జరుగుతుంటుంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి గ్రామాల నుంచి వస్తుంటారు. ప్రతి ఏటా గ్రామ పంచాయతీకి రూ.15లక్షల వరకు పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

దుమ్ముతో సతమతమవుతున్నాం



మెయిన్ రోడ్డు నుంచి ఆత్మకూరు(ఎం) లోపలి వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. నిధులు మంజూరయ్యాయని చెప్పారు. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నాం.
– బబ్బూరి లింగం, ఆత్మకూరు(ఎం)

వాహనాలు దెబ్బతింటున్నాయి



మెయిన్ రోడ్డు నుంచి లోపలికి రెండు కిలో మీటర్లు ఉంటుంది. సీసీ, బీటీ పూర్తిగా లేచిపోయింది. చిన్న చిన్న గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో నీరు అందులో నిలిచి చిత్తడిగా మారుతుంది. వాహనాలు దెబ్బతింటున్నాయి. – లోడి శ్రీను, ఆత్మకూరు(ఎం)

ఈఓ నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్: జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఈఓ నరేందర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా కేంద్రంలో ఉన్న దేవాలయాల్లో జరిగిన అవినీతిపై దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పురాతన దేవాలయాల్లో పూజలు నిర్వహించకపోయినా.. పూజలు చేస్తున్నట్లు ఎండోమెట్ నుంచి ప్రతి నెలా జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు వడిచర్ల శరత్ యాదవ్, దాసరి మధు, నరేష్, శ్రీధర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మహేందర్



యాదగిరిగుట్ట: సీపీఐ యాదగిరిగుట్ట మండల కార్యదర్శిగా చిన్నకందుకూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కల్లెపల్లి మహేందర్ ఎన్నికయ్యారు. శనివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు కాంగ్రెస్‌లో చేరడంతో కల్లెపల్లి మహేందర్‌ను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు



కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులు

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) నుంచి కప్రాయపల్లి వరకు గుంతల రోడ్డుకు శని వారం ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేశారు. ఆత్మకూరు(ఎం) నుంచి మోత్కూ రు వరకు బీటీ రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ఈ నెల 7న 'సాక్షి' దినపత్రిక 'రోడ్డంతా గుంతలే' శీర్షికన కథనాన్ని ప్రచురించింది. ఈమేరకు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు బీటీ వేస్తూ మరమ్మతు పనులు చేపట్టారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలి

బొమ్మలరామారం: అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ కోరారు. శనివారం బొమ్మలరామారం మండలంలోని తూంకుంట గ్రామంలో నిర్వహించిన వృత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల వృత్తిదారులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, బాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు, భూములు, నగేష్, రాములు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి పారదర్శకంగా నిధుల వెచ్చింపు

రామన్నపేట: వెల్లంకి గ్రామ అభివృద్ధికి మంజూరైన నిధులను పారదర్శకంగా వెచ్చిస్తున్నట్లు సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి 2023 వరకు ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం, పన్నులు విరాళాల ద్వారా వచ్చిన ఆదాయం, వ్యయాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పి.యాదయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

తుర్కపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద తుర్కపల్లి మండలంలో చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 13 విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. 2021 డిసెంబర్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ఊట కుంటలు, కట్టు కాలువలు నిర్మాణ పనులతో పాటు కూరగాయల పందిళ్లు, వ్యవసాయ కల్లాలు, పశువుల పాకలు, నర్సరీ మొక్కల పెంపకం మొత్తం 832 పనులు చేపట్టారు. అందుకు రూ.5,65,65,312 వెచ్చించగా కూలీలకు రూ.4,53,09,294, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1,12,56,312 ఖర్చు చేశారు. ఈ పనులకు సంబంధించి ఈ నెల 6 నుంచి 15 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి సామాజిక తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో అవకతవకలకు పాల్పడిన ఏపీఓకు రూ.100, ఈసీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌కు రూ.2,532, టీఏలకు రూ.5.145, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.744లు, జేపీఎస్‌లకు రూ.442 ఫెనాల్టీ విధించినట్లు ప్రిసైడింగ్ అధికారి. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, క్లస్టర్ ఏపీడీ శ్యామల, ఎంపీటీసీ సభ్యులు గిద్దె కరుణాకర్, ధనావత్ మోహన్ బాబునాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, ఎస్టీఎం అంజత్ అలీ, ఎస్ఆర్‌పీ భద్రునాయక్, ఏపీఓ నర్సయ్య, పంచాయితీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, సీఓలు, మేట్లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

రామన్నపేట: మండలంలోని జనంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. గురుస్వామి ఆధ్వర్యంలో నగరసంకీర్తన అనంతరం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి పూజలు జరిపించారు. అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు, పుష్ప, ఫలాభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు మేడి ఉపేందర్, బుర్ర సత్యనారాయణ, పండుగ మహేష్, ఆగు శ్రీశైలం, రాచమల్ల మహాలింగం, చొప్పరి మల్లేష్, మేడబోయిన శ్రీకాంత్, మల్లెబోయిన శివకృష్ణ, పోశబోయిన పెద్దనర్సింహ, మేడబోయిన మహేష్, చొప్పరి ఉపేందర్‌పండుగ నరేష్, పులి లోకేష్, పావిరాల మదన్, చొప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్: మండల కేంద్రంలోని నందాల భావన మహేష్ నివాసం వద్ద శనివారం అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం మహాపడి కాల్చి స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గురుస్వామి భాస్కరుణి రఘునాథరాజు, బచ్చ శ్రీశైలం, సిరబోయిన వెంకటమల్లేష్, దయ్యాల పాండు, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, నందాల సరోజనవెంకటేష్, బత్తుల సత్యలక్ష్మి సత్యనారాయణ, చిట్టిపోలు మంజులకృష్ణ, ఎంగల్‌దాస్ రమ్యఅశోక్, ఎలగందుల వసంత ఉమాకాంత్ దంపతులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ



వాటర్ క్యాన్లు పంపిణీ చేస్తున్న శ్యాంసుందర్‌రావు

భువనగిరి రూరల్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పీవీ శ్యాంసుందర్ రావు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసం వెంకటేశ్వర్లు, పిట్టల అశోక్, మంగు నర్సింహ రావు, పార్టీ మండల అధ్యక్షుడు నల్లమస శేఖర్ గౌడ్, బూరుగు మణికంఠ, మట్ట బాలరాజు గౌడ్, వడ్డెబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివస్

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలో పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. అదేవిధంగా ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల హెల్త్ సూపర్‌వైజర్ బడుగు శ్రీరాములు, ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, అధ్యాపకులు ధనలక్ష్మి, శ్రీనివాస్, పూజ, యువరాజు, హర్షద, చైతన్య, సౌజన్య పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

భువనగిరి క్రైం: మహిళా న్యాయమూర్తిపై లైంగిక వేధింపులకు గురిచేసిన వారిని విచారించి, కఠినంగా శిక్షించాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరిలోని బార్ అసోసియేషన్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని మహిళా న్యాయమూర్తి తన ఆత్మహత్యకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టుకు బహిరంగ రాశారని, మహిళా న్యాయమూర్తికి రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదువ్వు సోమయ్య, తడక మోహన్, బొల్లపల్లి కుమార్, బొడ్డు కిషన్ భీమగోని శ్రీనివాస్, ఆకుల మల్లేశం, ఎండీ ఖయ్యూం పాల్గొన్నారు.

యూకలిప్టస్ తోట దగ్ధం

రాజాపేట: మండలంలోని నెమిల శివారు ప్రాంతంలో శనివారం యూకలిప్టస్ తోట దగ్ధమైంది. రైతు శ్యామకూర శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తనకున్న మూడు ఎకరాలతోపాటు తన అన్న శ్యామకూర నవీన్‌రెడ్డి మూడు ఎకరాల యూకలిప్టస్ తోట దగ్ధమైందని తెలిపాడు. ఈ సమాచారాన్ని పక్క రైతులద్వారా తెలుసుకుని అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కారణాలపై అనుమానం వ్యక్తం చేస్తూ రాజాపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతు శేఖర్‌రెడ్డి తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 13వ వార్డులో నీటి సరఫరా నిర్వహణకు రూ.15లక్షలు, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అదనపు హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు, హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీ నిర్వహణకు రూ.5లక్షలతో పట్టణ ప్రగతి, 15వ ఆర్థిక సంఘ నిధులతో పనులు చేపట్టేందుకు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, సుర్కంటి జ్యోతిరంగారెడ్డి, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, కుడికాల అఖిలబలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యుడు జల్ది నర్సింహ, మేనేజర్ శ్రీనివాసస్వామి, ఏఈ శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు



వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రామన్నపేట: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ నాగేశ్వర్ తెలిపారు. శనివారం రామన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో వెంకటనరేష్, రాజేశ్వరి, విజయభాస్కర్‌రెడ్డి, ఏడీఈ నరేష్‌కుమార్‌రెడ్డి, ఏఈలు నర్సింహ, మచ్చేందర్ ఏట శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ సత్యపాల్‌రెడ్డి, మత్స్యగిరిగౌడ్, లైన్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు



వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

భువనగిరిటౌన్: వక్ఫ్‌బోర్డు భూమి నుంచి అక్రమంగా పట్టాలు పొందితే రద్దు చేస్తామని వక్ఫ్ బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ హయ్యుం ఖాన్ అన్నారు. శనివారం ఆయన భువనగిరి పట్టణంలోని పాషాహి అష్రఖానా పీర్ల కొట్టానికి చెందిన 963 సర్వేనంబర్ ఎకరం 18గుంటల వక్ఫ్ బోర్డు భూమిని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 963 సర్వే నంబర్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో భూమిని పరిశీలించినట్లు తెలిపారు. వక్ఫ్‌బోర్డు భూమి అమ్మకాలు చేసినా, కొనుగోలు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక పోలీసులను పిలిపించి వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమి అని సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా.. మోసం చేసి తమకు వక్ఫ్ బోర్డు భూములు అమ్మారని, తమ డబ్బులు తమకు ఇప్పించాలని వక్ఫ్‌బోర్డు భూమి కొనుగోలు చేసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇంతియాజ్, ఎండీ బురాన్, ఎండీ సైఫ్, ఎండీ సిరాజ్, ఎండీ సల్మాన్, సయ్యద్ సల్మాన్, షాహిదా, యూసుఫ్‌బీ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ఆలేరురూరల్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ కో ఇన్‌చార్జ్ గ్యాదపాక మల్లేషం ఆరోపించారు. ఈనెల 21న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి, మాదిగలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు బోడ నరేష్, మండల అధ్యక్షులు అందె సుధాకర్, మీసాలు ఉప్పలయ్య, రాచమల్ల సిద్దులు, రాగళ్ల విజయ్, సందీప్, సురేష్, శేఖర్, రవి, యాదగిరి, వెంకటేష్, క్రిష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

భువనగిరి రూరల్: మండలంలోని హనుమాపురం గ్రామ ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి, ఆ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలోని సర్వే నంబర్ 28లో 76 ఎకరాల భూమిని శనివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏషాల అశోక్, గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ హన్మాపురంలోని ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టి తవ్వుతున్నారని, రెవెన్యూ అధికారులు దీనికి కాపలాగా ఓ వ్యక్తిని నియమించాలన్నారు. కార్యక్రమంలో దాసరి లక్ష్మయ్య, నాగపురి యాదగిరి, ముడుగుల సుజాత రంగమ్మ, నాయుడు, దుర్గాభవాని, రంగ బాలకృష్ణ, రంగా అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై దృష్టి సారించాలి



వీరారెడ్డిపల్లి పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న లింగారెడ్డి

తుర్కపల్లి: తల్లిదండ్రులు విద్యార్థుల చదువులపై దృష్టి సారించాలని జిల్లా సంఘటిత విద్య సమన్వయ కర్త పెసరు లింగారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని మల్కాపూర్, వీరారెడ్డిపల్లి, మాదాపూర్‌లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. తొలిమెట్టు, ఉన్నతి విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట తొలిమెట్టు మండల నోడల్ అధికారి మాలతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యం

- సర్టిఫికెట్ల కోసం చెప్పులరిగేలా తిరుగుతున్న ప్రజలు
- ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో పేరుకుపోతున్న దరఖాస్తులు

ఆలేరురూరల్: ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రాల జారీలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వకపోవడంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, కులం, ఆదాయం సర్టిఫికెట్ కోసం చేసుకున్న దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. వివిధ సర్టిఫికెట్ల కోసం మండల ప్రజలు, విద్యార్థులు చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకునేవారే లేరని గ్రామస్తుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అయితే ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బాహదూర్‌పేటలో దళిత కుటుంబానికి చెందిన సంఫీ యాదగిరి కొద్ది కాలం క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతని కుమారుడు సంఫీ మహేందర్ తన తండ్రి పేరు మీద ఉన్న ఇల్లును తన పేరున మార్చుకునేందుకు తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవంబర్ 17న పంచనామా నిర్వహించి తహసీల్దార్‌కు నివేదిక సమర్పించారు. కానీ తహసీల్దార్ తాను సంతకం చేయనని నిరాకరించారు. దీంతో బాధితుడు తన తండ్రి ఫొటోతో తన తల్లితో కలిసి ఇటీవల ఆందోళనకు దిగాడు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా కార్యాలయంలో అప్పటి జనన, మరణ రికార్డులు చూసి, అందులో మరణించిన వ్యక్తి పేరు నమోదై ఉంటేనే సంతకం చేస్తామని తెలిపారు.

'దరఖాస్తులు కనిపించడం లేదు'

భువనగిరిక్రైం: జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులు కనిపించకుండా పోతున్నాయని, దీంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. శనివారం భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆయన సామాజిక కార్యకర్తలు పోచం సోమయ్య, చింతా బాలయ్యతో కలిసి దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దరఖాస్తులు మిస్ అవుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ మంజులను సంప్రదించగా, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని తెలిపారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న అనురాధ

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో సింగన్నగూడెం సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మరమ్మతులు చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం భువనగిరిలోని పార్టీ కార్యాలయంలో పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సీపీఎం పట్టణ కార్యదర్శి కృష్ణ, రాజు, ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, నాగమణి పాల్గొన్నారు.